బుధవారం, మే 20, 2026
RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి (వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

## యుజిడీ నిర్మాణ పనులను పరిశీలించిన
# మాజీ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

పద్మక్రాంతి, మే 19,(కూకట్పల్లి ప్రతినిధి )



ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని తులసి నగర్ 2 కాలనీ లోని నూతనంగా నిర్మిస్తున్న భూగర్భ డ్రైనేజీ లైన్ నిర్మాణ పనులను డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పి.ఎ.సి చైర్మన్ శ్రీ అరేకపూడి గాంధీ సహకారంతో డివిజన్ లో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. నూతనంగా నిర్మిస్తున్న డ్రైనేజీ లైన్ నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, పోశెట్టిగౌడ్, నాగేష్ గౌడ్, అభిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## జన గణనను సమగ్రంగా
# నమోదు చేయాలి

- నమోదును సూపర్వైజర్లు పర్యవేక్షించాలి
- అదనపు కలెక్టర్ భాస్కరరావు



సామల సిద్దులు – ఆలేరు, మే 19 ( పద్మక్రాంతి) :



జన గణనలో ప్రతి ఇంటి వివరాలను సమగ్రంగా నమోదు చేసి, ఎన్యూమరేటర్లు పొరపాట్లు జరగకుండా విధులు నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. ఆలేరు మున్సిపాలిటీలో పరిధిలో ఇండ్ల గణన నిర్వహణ తీరును ఆయన మున్సిపల్ సెన్సెస్ చార్జ్ ఆఫీసర్, కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డితో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున వీలైనంతవరకు ఉదయం వేళలోని విధులు నిర్వహించాలని ఎన్యూమరేట్ లకు సూచించారు. జన గణనను సూపర్వైజర్లు నిరంతరం పర్యవేక్షించాలని గృహ గణన పురోగతిని రోజువారీగా సమీక్షించాలని తెలిపారు. ప్రతి ఇంటి యొక్క వివరాలను నమోదు చేయాలని నమోదులో ప్రతి ప్రశ్న యొక్క సమాధానాన్ని ఇంటి వారి నుండి ఎన్యుమరేటర్లు సేకరించాలని సూచించారు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఎటువంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని ఆదేశించారు.ప్రభుత్వం నిర్దేశించిన గడువు ప్రకారం జూన్ 9లోపు జనగణనను ముగించడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఈ కార్యక్రమశీలో మాస్టర్ ట్రైనర్ దూడల వెంకటేష్, సూపర్వైజర్ పోరెడ్డి రంగయ్య, ఎన్యూమరేటర్లు సుదర్శన్ , శ్రీనివాస్, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు తదితరులు ఉన్నారు.

## టీఎంయూ నూతన కమిటీ ఎన్నిక



ఇబ్రహీంపట్నం ప్రతినిధి, మే 19,(పద్మక్రాంతి):

ఇబ్రహీంపట్నం డిపోలో తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జి. ఆర్ చందర్ ఆద్వర్యంలో మంగళవారం నూతన కమిటీని ఏర్పాటు చేశారు.అధ్యక్షునిగా టి.ఎస్. రెడ్డి ,ప్రధాన కార్యదర్శి ఎం సీ జంగయ్య, ఉపాధ్యక్షుడిగా బుగ్గ రాములు ,యాదయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ గా ప్రవీణ్ కుమార్ , కోశాధికారి గా జి ఎస్ రెడ్డి ,ప్రచార కార్యదర్శి గా గంధం యాదగిరి లను ఎన్నిక చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్ టి సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ లీకేజీ పనులను
# త్వరగా పరిష్కరించాలి

**మున్సిపల్ చైర్ పర్సన్ గొడిశెల సంధ్యారాణి- రాజా రమేష్**

మంచిర్యాల జిల్లా/ రామకృష్ణాపూర్ మే 19 (పద్మక్రాంతి):



రామకృష్ణాపూర్ పట్టణం క్యాతనపల్లి మున్సిపాలిటీ లోని 17వ వార్డు విద్యానగర్ లో మంగళవారం మున్సిపల్ చైర్ పర్సన్ గొడిశెల సంధ్యారాణి సందర్శించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక ప్రజలు ఆ వార్డులో డ్రైనేజీ లీకేజీ అవుతుందని తెలపడంతో చైర్ పర్సన్ డ్రైనేజీ పనులను త్వరితగతిన మరమ్మతులు చేపట్టి శాశ్వతంగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డ్రైనేజీ లీక్ అవడం వల్ల అనారోగ్య సమస్యలు రాకుండా పారిశుధ్య పనులను మరింత వేగవంతం చేసి మెరుగుపరచాలని కోరారు. అదేవిధంగా ఇంటి పరిసర ప్రాంతాలలో చెత్తను వేయవద్దని తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రామిడి కుమార్, యూత్ నాయకులు లక్ష్మీకాంత్, మణి కుమార్, మున్సిపల్ సిబ్బంది, శానిటేషన్ ఇన్స్పెక్టర్ సునీల్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సంతోష్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మల్టీ డిపార్ట్మెంటల్ సమీక్ష సమావేశాలు



- మందమర్రి ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణ ప్రసంగం



మంచిర్యాల జిల్లా/రామకృష్ణాపూర్ మే 19 (పద్మక్రాంతి):

సింగరేణిలో అత్యుత్తమ శ్రేణి బొగ్గును అందించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని మందమర్రి ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా కాసిపేట రెండు గని ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జీఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి ఆదేశాల మేరకు సంస్థ వ్యాప్తంగా అన్ని ఏరియాలలో మల్టీ డిపార్ట్మెంటల్ సమీక్ష సమావేశాలను విస్తృతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కాసిపేట 2 గని పై మంగళవారం 3 షిఫ్టుల ఉద్యోగులతో ప్రత్యేక మల్టీ డిపార్ట్మెంటల్ సమీక్ష సమావేశానికి హాజరై అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం కంపెనీ నిర్దేశించుకున్న ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాల సాధన పై సుదీర్ఘంగా చర్చించారు. అండర్ గ్రౌండ్, ఓపెన్ కాస్ట్ గనులలో అత్యధిక యంత్రాల సరైన వినియోగం, ఉత్పాదకత పెంపుదల, సింగరేణి యాజమాన్యం ఉద్యోగుల కొరకు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, ఆర్థిక సంబంధిత విషయాలను అధికారులు కార్మికులకు క్లుప్తంగా వివరించారని తెలిపారు. గని ఉద్యోగులు యాజమాన్యం సూచించిన సలహాలు, సూచనలను నిరంతరం పాటించడం పట్ల ఉత్పత్తి ఉత్పాదకతను మరింత పెంచుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా పూర్తి నిబద్ధతతో క్రమశిక్షణతో తమకు కేటాయించిన విధులను సకాలంలో నిర్వర్తించడం పనితనాన్ని మెరుగు పరచుకోవడం ద్వారా అనుకున్న లక్ష్యాలను సులువుగా సాధించవచ్చని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం జి ఎల్, హాస్పిటల్ టు గని ఏఐటియుసి పిట్ సెక్రటరీ గొల్ల శ్రీనివాస్, ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి ఝా, ఏజీ ఎం ఆర్ వి ఎస్ ఆర్ కె ప్రసాద్, డీజీఎం పర్సనల్ సిహెచ్ అశోక్, డీజీఎం ఐఈడి కె. కిరణ్, ఐటి డిప్యూటీ మేనేజర్ రవి, క్వాలిటీ ఇన్చార్జి ప్రదీప్, కాసిపేట2 గని మేనేజర్ లక్ష్మీనారాయణ, సంక్షేమ అధికారి భార్గవ్, ఐ ఈ డి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్యామ్, గని ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 'ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్'
# ముమ్మర తనిఖీలు



- 120 కిలోల పాడైన నిల్వ ఆహారం ధ్వంసం
- ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలు విక్రయించాలి
- ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ఎన్. శివ శంకర్ రెడ్డి

సామల సిద్దులు – నల్లగొండ, మే 19 ( పద్మక్రాంతి) :

ప్రతి ఆహార వ్యాపారి తప్పనిసరిగా ఫుడ్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ కలిగి ఉండి ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలను విక్రయించాలని నల్లగొండ జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి ఎన్. శివ శంకర్ రెడ్డి అన్నారు.

ప్రజల ఆరోగ్యంతో ఆటలాడే ఆహార విక్రేతలపై ఆహార భద్రత చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

నాణ్యత లేని కల్తీ ఆహార విక్రేతలపై మంగళవారం నల్లగొండ జిల్లా ఫుడ్ సేఫ్టీ విభాగం కొరడా ఝులిపించింది. ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్ వాహనంతో పట్టణంలోని ఆర్పీ రోడ్, డీఈఓ కార్యాలయ పరిసరాలు, డీవీకే రోడ్, సాగర్ రోడ్ ప్రాంతాల్లోని హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలు, స్ట్రీట్ ఫుడ్ సెంటర్లు, మండీలలో అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహించారు.పలు హోటళ్లలో చికెన్, మటన్లను ఎలాంటి లేబులింగ్, "యూజ్ బై డేట్" లేకుండా ఫ్రిజ్లలో నిల్వ, శీతలీకరణ ఉష్ణోగ్రత లాగ్ బుక్స్ లేని నిర్వహణ, బేకరీలలో ఎక్స్పైరీ అయిపోయిన బిస్కెట్లు, చాక్లెట్లు, సాస్లను తాజా ఆహారంతో కలిపి ఉంచినట్లు గుర్తించిన అధికారులు వాటిని అక్కడికక్కడే నిర్వీర్యం చేశారు.డీవీకే రోడ్డులోని ఒక కేఫేలో టీ తయారీకి రంగులు వాడుతున్నట్లు గుర్తించి అక్కడ లభించిన అనుమానాస్పద టీ పొడి, చక్కెర నమూనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ శివ శంకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలన 99 రోజుల ప్రణాళిక లో భాగంగా నల్గొండ పట్టణంలో హోటల్స్, రెస్టారెంట్లపై ఆకస్మిక దాడులు నిర్వహించడంతో ఆహార వ్యాపారుల నిర్లక్ష్యం, నిబంధనల ఉల్లంఘనలు జరిగినట్లు గుర్తించామని తెలిపారు. అదేవిధంగా కొన్ని హోటల్స్ లో పాడైపోయిన సుమారు 120 కిలోల చికెన్, మటన్ ను ధ్వంసం చేశామని అన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన రెండింటికి మెరుగుదల నోటీసులు జారీ చేసి ఐదు అనుమానాస్పద నమూనాలను ల్యాబ్ కు పంపామని తెలిపారు. ఆహార విక్రేతలు పాత స్టాక్ను ముందుగా వినియోగించే 'ఫస్ట్ ఇన్ ఫస్ట్ అవుట్' విధానాన్ని పాటించాలని వినియోగించే నూనెల పరిమితిని మించకూడదని సూచించారు.ఆహార పదార్థాలను ప్యాక్ చేయడానికి పాత వార్తాపత్రికలను వాడకూడదని హెచ్చరించారు. అదేవిధంగా వినియోగదారులు కూడా ఆహార పదార్థాలను కొనే ముందు వాటి పరిశుభ్రత, గడువు తేదీలను గమనించాలని, ఎక్కడైనా కల్తీ లేదా కుళ్ళిన ఆహారం విక్రయిస్తున్నట్లు అనుమానం వస్తే వెంటనే ఫుడ్ సేఫ్టీ శాఖకు ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ తనిఖీల్లో ఎఫ్ఎస్వో తో పాటుగా ఎఫ్ఎస్డబ్ల్యూ టెక్నీషియన్ ఎం. వెంకటపతి, డ్రైవర్ పి. వంశీ తదితరులు ఉన్నారు.






ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్ వాహనంతో ఆహార భద్రతా అధికారులు

# వ్యవసాయ విస్తరణలో పెరుగుతున్న స్మార్ట్ టూల్స్ పాత్ర.



- ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ విద్యా విభాగం మాజీ డైరెక్టర్ డా. సుధారాణి.
- వ్యవసాయంలో కృత్రిమ మేధస్సు వినియోగం.
- ఘనంగా రైస్ ప్రాజెక్ట్ స్టేక్హోల్డర్స్ లో వర్క్షాప్.

హైదరాబాద్, మే 19 (పద్మక్రాంతి ప్రతినిధి):

భారత వరి పరిశోధన సంస్థ ఆధునిక వ్యవసాయంలో కృత్రిమ మేధస్సు మంగళవారం భారతీయ వరి పరిశోధన సంస్థ, హైదరాబాద్లో రైస్ ప్రాజెక్ట్ స్టేక్హోల్డర్స్ వర్క్షాప్ జరిగింది. ఈ కార్యక్రమానికి సంస్థ డైరెక్టర్ డా. ఆర్.ఎం. సుందరం అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ విద్యా విభాగం మాజీ డైరెక్టర్ డా. సుధారాణి పాల్గొని మాట్లాడారు. వ్యవసాయ విస్తరణలో స్మార్ట్ టూల్స్ పాత్ర రోజురోజుకీ పెరుగుతోందని, ఈ తరహా యాప్లు రైతులకు ఎంతో ఉపయోగకరంగా మారతాయని అభిప్రాయపడ్డారు. రైస్ యాప్ను మరింత సమర్థవంతంగా రూపొందించేందుకు పలు విలువైన సూచనలు చేశారు. ముఖ్యంగా రైతులకు అందించే తుది సలహాలు స్థానిక రైతుల భాషలో ఉండాలని, యాప్లో ఫోటోలు అప్లోడ్ చేసే ప్రక్రియను మరింత సులభతరం చేయాలని సూచించారు. అదేవిధంగా వివిధ వ్యవసాయ వాతావరణ మండలాల ఆధారంగా యాప్ పనితీరును ధృవీకరించడం, అన్ని రకాల మొబైల్ ఫోన్లలో యాప్ సులభంగా పనిచేసే విధంగా రూపొందించడం, రైతులకు అనుకూలమైన వినియోగదారు స్నేహపూర్వక ఇంటర్ఫేస్ కల్పించడం అవసరమని తెలిపారు. యాప్లో యాంకర్ ఆధారిత చాట్బాక్స్ ద్వారా రైతుల ప్రశ్నలకు మరింత ఖచ్చితమైన సమాధానాలు అందించే విధంగా ధృవీకరణ వ్యవస్థను అభివృద్ధి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో భాగంగా రైస్ ప్రాజెక్ట్ బ్రోచర్ను అతిథులు ఆవిష్కరించారు. ఈ బ్రోచర్ ద్వారా ప్రాజెక్ట్ లక్ష్యాలు, యాప్ ముఖ్య లక్షణాలు మరియు రైతులకు అందించే సేవల వివరాలను తెలిపారు. డా. ఆర్.ఎం. సుందరం మాట్లాడుతూ... రైతులకు సకాలంలో సరైన సలహాలు అందించేందుకు డిజిటల్ టెక్నాలజీల వినియోగం అత్యంత అవసరమని తెలిపారు. రైస్ మొబైల్ యాప్ ద్వారా వరి పంటలో కనిపించే సమస్యలను సులభంగా గుర్తించి, తగిన నిర్వహణ సూచనలు అందించవచ్చని వివరించారు. రైతులు యాప్లో అప్లోడ్ చేసే చిత్రాలకు జియోట్యాగింగ్ సదుపాయం కల్పించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. దీని ద్వారా ఏ ప్రాంతంలో ఏ తెగులు లేదా పురుగు సమస్య ఎక్కువగా నమోదవుతుందో గుర్తించవచ్చని పేర్కొన్నారు. తద్వారా వచ్చే పంట సీజన్లో ఆయా ప్రాంతాల రైతులకు ముందస్తు హెచ్చరికలు, తగిన నిర్వహణ సూచనలు అందించే అవకాశం ఉంటుందని వివరించారు. డా. శైలజతో పాటు రైస్ ప్రాజెక్ట్ శాస్త్రవేత్తల బృందం యాప్ యొక్క ప్రధాన ప్రత్యేకతలు, పనితీరు, వినియోగ విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో భాగంగా రైస్ యాప్ ప్రదర్శన, వినియోగదారుల అభిప్రాయాల సేకరణ, ఇంటరాక్టివ్ సెషన్లు నిర్వహించారు. రైతు సమాజానికి ఆధునిక సాంకేతికతను చేరువ చేసి, పంట సమస్యలను ముందుగానే గుర్తించి సరైన నిర్వహణ చర్యలు చేపట్టేందుకు దోహదపడనుందన్నారు.



